క్లుప్తంగా

స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన ఈవీఎంలు



స్ట్రాంగ్ రూమ్ వద్ద సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా

మార్కాపురం రూరల్: మార్కాపురం నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలు శనివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో మార్కాపురం చేరాయి. సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఎస్‌వీకేపీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలను భద్రపరిచారు. వీవీ ప్యాట్‌లు 334, ఈవీఎంలు 308, కంట్రోలర్స్ 308 వచ్చాయని సబ్ కలెక్టర్ వెల్లడించారు.

119 మద్యం బాటిళ్లు స్వాధీనం



నిందితులు, పట్టుకున్న మద్యం సీసాలతో సెబ్ అధికారులు

కంభం: అక్రమంగా మద్యం కలిగి ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మార్కాపురం సెబ్ డీఎస్పీ దుర్గా ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సెబ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. కంభం బస్టాండు వద్ద ఉన్న ప్రభుత్వం మద్యం దుకాణం వద్ద శనివారం రాత్రి గం.9.30 కు ఇద్దరు వ్యక్తులను నిలిపి తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ గోతంలో 119 మద్యం లభించాయి. వెంటనే వారిద్దరిని అదుపులోకి తీసుకొని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నలుబుల శేషారావు, నరాళ రమణారెడ్డిలను రిమాండు కోసం గిద్దలూరు కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఆయన తెలిపారు.



త్రిపురాంతకంలో ప్రసంగిస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి



త్రిపురాంతకంలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



పెద్దారవీడు: ప్రజలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్

కార్యకర్తలకు అండగా ఉంటా

- వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

త్రిపురాంతకం: 'నేను కార్యకర్త స్థాయి నుంచే వచ్చా.. కార్యకర్తల కష్టాలు, ఇబ్బందులన్నీ నాకు తెలుసు.. అందుకే మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా.. అండగా ఉంటా.. ఇవి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే ఎన్నికలు.. అందుకే మరో ఆలోచన లేకుండా అందరం ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీని వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు అందించాలి' అని వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి పిలుపునిచ్చారు. త్రిపురాంతకంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో నా ఆత్మీయ బంధువుల్లారా అంటూ కార్యకర్తలనుద్దేశించి చెవిరెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో అద్భుతమైన పాలన అందించగా, ప్రస్తుతం ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తూ ఐదేళ్లపాటు తండ్రికి మించిన పాలన అందించారని తెలిపారు. రాష్ట్రంలో మంచి పాలన కోసం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు జరుగుతున్న ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేద్దామని, కార్యకర్తలందరికీ అండగా ఉంటామని చెవిరెడ్డి హామీ ఇచ్చారు. రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డి దగ్గరకు 1988లో తాను చేరగా, ప్రస్తుతం జగనన్న వరకు మూడు తరాలవారిని విడవకుండా గత 36 సంవత్సరాలుగా వారితో కలిసి పనిచేస్తున్నానన్నారు. గత ప్రభుత్వం తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఎన్ని ఆటంకాలు, ఇబ్బందులు ఎదురైనా మరోవైపు చూడకుండా తన రాజకీయ ప్రస్తానం కొనసాగుతోందన్నారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలను ఇటీవల జగనన్న దృష్టికి తీసుకెళ్లి ప్రస్తావించినట్లు తెలిపారు. పులివెందుల ప్రజలే కాకుండా.. యర్రగొండపాలెం ప్రజలు కూడా నిన్ను అంతగా అభిమానిస్తారని జగనన్నతో చెప్పగా, దానికి ఆయన నిజమేనంటూ ఎంతో ఆనందపడ్డారని తెలిపారు. మీరు చూపిస్తున్న అభిమానం ఓట్ల రూపంలో మారి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీని వైఎస్సార్ సీపీకి అందించాలని చెవిరెడ్డి ఆకాంక్షించారు. అందుకు యువకులు కేరింతలు కొడుతూ జై జగన్ అంటూ నినదించారు.

యర్రగొండపాలెం నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక బస్సుయాత్రలో ఉన్న జగనన్నపై దాడి చేయగా తలకు బలమైన గాయమైందని చెబుతూ.. తిరిగి దాడులు చేయడం మన విధానం కాదని, మనమంతా జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు బ్యాలెట్ ద్వారా మద్దతు తెలుపుదామని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు చూపిస్తున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 24న నామినేషన్ల రోజు అందరూ పాల్గొనాలని కోరారు. ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్ సీపీ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, వెంగళరెడ్డి, ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ మల్లికార్జున్, పార్టీ నాయకులు రంగబాబు, సుక్రునాయక్, ప్రసాద్, సరళ తదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వేదికపై చెవిరెడ్డిని కలిసిన ప్రముఖులు ఆయనను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఆలయాలలో చెవిరెడ్డి, తాటిపర్తి పూజలు...

త్రిపురాంతకంలోని శ్రీబాలాత్రిపురసుందరీదేవి, శ్రీపార్వతీ సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాలలో వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐవీ సుబ్బారావు సాదరంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం ప్రసాదాలు అందజేశారు.



పుల్లలచెరువులో మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన తాటిపర్తి

పుల్లలచెరువును రెండో పులివెందులుగా తీర్చిదిద్దుతా : చెవిరెడ్డి

పుల్లలచెరువు: పశ్చిమ ప్రకాశంలో వెనుకబడిన మండలమైన పుల్లలచెరువు ప్రాంతాన్ని రెండో పులివెందులుగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పార్టీ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డితో కలిసి ఆదివారం పుల్లలచెరువు మండలంలోని వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీసులతో ఒంగోలు ప్రాంత ప్రజలకు సేవచేసే భాగ్యం కలిగిందని, ప్రజలకు సేవ చేయడంలో తాను ముందుంటానని తెలిపారు. పార్టీని నమ్ముకుని పని చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గం రాష్ట్రంలో రెండో పులివెందులుగా ఉంటుందనే విషయం సీఎం జగన్ వద్ద కూడా ప్రస్తావించినట్లు తెలిపారు. జగనన్న మాట నిలబెట్టే విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి తనతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కష్టపడి పనిచేస్తామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో రూ.972 కోట్లతో 5,096 పనులు పూర్తి చేశామన్నారు. పదవులు అడ్డం పెట్టుకుని వ్యాపారం చేసుకునే వ్యక్తిని తాను కాదని, తనకు తెలిసింది ప్రజలకు సేవ చేయడమేనని ఉద్ఘాటించారు. తన సోదరుడు యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ను, తనను గెలిపించాలని కోరారు. తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్న ఎంపీ అభ్యర్థిగా రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. ఆయన ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, తమ ఇద్దరినీ ప్రజలు గెలిపించి సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. అభివృద్ధి చేయలేనప్పుడు రాజకీయాలు మానుకుంటామని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ముందుగా భారీ గజమాలతో చెవిరెడ్డి, తాటిపర్తిని నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. భారీ ఎత్తున కార్యకర్తలు తరలిరావడంతో సభావేదిక వైఎస్సార్ సీపీ జెండాలతో నిండిపోయింది. కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్, ఏఎంసీ చైర్మన్ సింగారెడ్డి పోలిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, యండ్రపల్లి స్వామి, బాలునాయక్, వెంకటరెడ్డి, యేసోబు, రవణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షుడు గోవిందరెడ్డి, ఎంపీటీసీ రాములు, మండల ఉపాధ్యక్షుడు రవణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గాలిరెడ్డి, కృష్ణ, జిల్లా మహిళా నాయకురాలు రవణమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, యూత్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు గడ్డం సుబ్బయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

జీవితమంతా ప్రజాసేవకు అంకితం : చెవిరెడ్డి

పెద్దారవీడు: ప్రజా సేవకే తన జీవితం అంకితం చేస్తానని, ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి కోరారు. పెద్దారవీడులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. తొలుత చెవిరెడ్డిని గజమాలతో సత్కరించి పూలుచల్లుతూ బాణసంచా పేల్చి జై జగన్ నినాదాలతో ఉత్సాహంగా కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే అర్హతే ప్రామాణికంగా చేరాయని, అవన్నీ మళ్లీ కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే వైఎస్సార్ సీపీకి ఓటు వేయండన్న దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎంపీపీ ఏర్వ చలమారెడ్డి, సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ, స్థానిక నాయకులు కాసు వెంకటరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, బత్తుల సాలయ్య, గొట్టం వేణుగోపాలరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే మరింత సంక్షేమం



ప్రచారం చేస్తున్న అన్నా దుర్గా కుమారి



లబ్ధిదారులకు కరపత్రం అందజేస్తున్న అన్నా కృష్ణచైతన్య



పొదిలి వైఎస్సార్ నగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న అన్నా అనూష

పొదిలి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే మరింత సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణచైతన్య పేర్కొన్నారు. ఆదివారం పొదిలి నగర పంచాయతీ 19వ వార్డులోని బెస్తపాలెం, పీఎస్‌ఆర్ కాలనీ, పొదిలమ్మ నగర్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, పోస్టాఫీస్‌లైన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రచారం చేశారు. మే 13న నిర్వహించనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు, యక్కలి శేషగిరిరావు, కొత్తూరి శ్రీనివాసరావు, మండలపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవండి

ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అనూష కోరారు. ఆదివారం పొదిలి నగర పంచాయతీ 12వార్డులోని వైఎస్సార్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ నూర్జహాన్ బేగం, గౌసియా బేగం, దోర్నాల వరలక్ష్మమ్మ, మెట్టు రమణమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి

మార్కాపురం టౌన్: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు సతీమణి దుర్గాకుమారి కోరారు. ఆదివారం ఆమె పట్టణంలోని అమ్మవారిశాలలో పూజలు చేసిన అనంతరం 6వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోమారు దీవించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ కృష్ణ సతీమణి మాజీ కౌన్సిలర్ లీలావతి, పీ విజయలక్ష్మి, జీ వనజాక్షి, ఉన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త సస్పెండ్

బేస్తవారిపేట: మండలంలోని కొత్త మల్లాపురం అంగన్‌వాడీ కార్యకర్త ఎం రమణమ్మను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు సీడీపీఓ బీ నాగమణి తెలిపారు. ఈనెల 5వ తేదీ సాక్షిలో 'టీడీపీ కార్యకర్తా?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించి, టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సస్పెన్షన్ ఉత్తర్వులు అమల్లో ఉంటాయన్నారు. పాత మల్లాపురం అంగన్‌వాడీ కార్యకర్తకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు సీడీపీఓ తెలిపారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతుల సంక్షేమం

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతుల సంక్షేమం ఉంటుందని గిద్దలూరు సమన్వయకర్త మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లె, కొండపేట గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తు పై మీ ఓటు వేసి వేయించాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఎమ్మెల్యే సోదరి పద్మ, వైస్ చైర్మన్‌లు ఆర్.డి.రామక్రిష్ణ, కాతా దీపికా, వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు దేమా చౌడేశ్వరి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్.మస్తాన్‌వలి, కంచిపల్లె సర్పంచి సమాధుల వెంకటరాజమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు బొప్పూరి మత్తయ్య, దేమా శ్రీరాములుయాదవ్, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గుళ్లా రామక్రిష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, కోటా సత్యనారాయణ, బాదం గోపాల్,పోలేపల్లె శివ, గర్రె వెంకటసుబ్బారావు, కాపు సంఘం నాయకులు కావేటి ఈశ్వర్‌నాయుడు, ముద్దర్ల శ్రీను, జానకి రంగనాయకులు, అంగం వాసు, పాలుగుళ్ల నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, సూరేపల్లె రామక్రిష్ణ, పాల్‌ప్రతాప్, నంద్యాల బాల సుబ్రమణ్యంయాదవ్, పాముల శ్రీకాంత్‌యాదవ్, నాసరి శ్రీను, బాలచెన్నయ్య, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, పాలుగుళ్ల అనసూయ, సునీల్‌రెడ్డి, అపర్ణరెడ్డి, మైనార్టీ నాయకులు గఫూర్, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కల్పనరెడ్డి

మయూర్ కంపెనీ అధినేత సుబ్బారావు మృతి



మృతి చెందిన సుబ్బారావు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో గుడ్‌విల్ ట్రేడ్ లైన్స్ మయూర్ కంపెనీ అధినేత ఊటుకూరి సుబ్బారావు(70)మృతి చెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను ఆదివారం మెరుగైన చికిత్స కోసం ఒంగోలు కిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. సుబ్బారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఖబడ్దార్ అశోక్‌రెడ్డి

గిద్దలూరు రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించి మాట్లాడే స్థాయి నీది కాదు అశోక్‌రెడ్డి.. ఖబడ్దార్ అని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మదిరె నెమిలిరెడ్డి అన్నారు. ఎంపీటీసీగా డిపాజిటు రాని నీకు రాజకీయ భిక్షపెట్టి ఎమ్మెల్యే చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది అని గుర్తు చేశారు. విజయవాడ బహిరంగ ర్యాలీలో రాయి దాడి పై గిద్దలూరు టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నెమిలిరెడ్డి తీవ్రంగా ఖండించారు. కోడి కత్తిలాంటిదే ఈ రాయి దాడి అంటూ చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. విశ్వసనీయత, విశ్వాసం వంటి మాటలకు అర్థం తెలుసుకుని రాజకీయాల్లో మనుగడ సాగించాలని హితవు పలికారు.

సీఎం జగన్ హత్యకు ప్రతిపక్షాల కుట్ర



మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే రాంబాబు, జంకె తదితరులు

- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

మార్కాపురం టౌన్: రాష్ట్ర ప్రజలకు 2014లో అడ్డగోలు హామీలిచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా అధోగతిపాలు చేశాడని, అలాంటి తప్పిదాన్ని 2024లో మళ్లీ చేయవద్దని ప్రజలను వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు. ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని తూర్పు వీధిలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భౌతికంగా నిర్మూలించాలని ప్రతిపక్షాలు కుట్ర పన్నాయని, అందులో భాగంగానే విజయవాడలో హత్యాయత్నానికి పాల్పడ్డారని నిప్పులు చెరిగారు. 2024లో రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం కావాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థినైన తనను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో తమకు నచ్చిన అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించుకునే బాధ్యత ఓటర్లకు ఉందన్నారు. 'మీరు ఓటు వేయకుంటే నా శవాన్ని చూస్తార'ని టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఇటీవల మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ.. కులాలను వేరుచేసి ఓటర్లను మభ్యపెట్టేందుకు టీడీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు అన్ని కులాలు సమానమేనని, సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీ బేగ్, ఏపీ పొల్యూషన్ బోర్డు డైరెక్టర్, యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసులరెడ్డి, మహిళా నాయకులు ప్రమీలారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గుంటక వెంకటరెడ్డి, తాడిపత్రి చెన్నారెడ్డి, గొలమారి శివారెడ్డి, గుంటక చెన్నారెడ్డి, మారంరెడ్డి కిట్టు, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు పుష్పలత, డాక్టర్ కనకదుర్గ, నగేష్, శ్రీనివాసులు, యూత్‌నాయకులు బొమ్మిరెడ్డి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పై దాడి హేయమైన చర్య

సాక్షి నెట్‌వర్క్: విజయవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి పై దాడికి నిరసనగా గిద్దలూరు నియోజకవర్గంలో పలుచోట్ల పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. గిద్దలూరులో వైఎస్సార్ సీపీ యువజన నాయకులు రామచంద్రారెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, క్రిష్టియన్‌మైనార్టీ జిల్లా అధ్యక్షుడు గోన రంజిత్‌కుమార్, బేస్తవారిపేటలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి నల్లబ్యాడ్జీలు ధరించి సీఎంపై జరిగిన దాడికి నిరసన వ్యక్తం చేశారు. బేస్తవారిపేట కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, మాజీ జెడ్పీటీసీ తాతపూడి ఐజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి

సీఎం జగన్‌పై దాడికి ఖండన

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సీఎం జగన్‌పై దాడిని ఆయనతోపాటు పార్టీ నేతలు వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా ఖండించారు. సీఎం జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక భౌతికదాడులకు పాల్పడటం హేయమైన చర్య అని అన్నారు.




తర్లుపాడు ఎస్సైకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

- ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదని, హింసకు పాల్పడటం పిరికిపందల చర్య అని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర ఖండించారు.
- సీఎం వైఎస్ జగన్‌పై దాడిని ఏపీ బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రటనలో తీవ్రంగా ఖండించారు. ఘటనలపై లోతైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

తర్లుపాడు: సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎస్సై సుధాకర్‌ను కలిసి ఆదివారం సాయంత్రం వినతిపత్రం సమర్పించారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీలు చెన్నకేశవులు, సుజాత, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, పెద్దమస్తాన్, మురారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాపులకు అండగా జగనన్న



ప్రజలకు అభివాదం చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి, పక్కన వెంకాయమ్మ



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న శివప్రసాదరెడ్డి

- మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి
- భీమవరం, ఈదర గ్రామాల్లో బూచేపల్లికి బ్రహ్మరథం

ముండ్లమూరు: కాపు నేస్తం పథకంతో రాష్ట్రంలో కాపులకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని భీమవరం, ఈదర, అయోధ్యనగర్ గ్రామాల్లో ఆదివారం రాత్రి మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సతీమణి నందినితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మహిళలు బూచేపల్లి కుటుంబ సభ్యులకు అడుగడుగునా హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సీకాలనీకి చెందిన రాయపూడి రామాంజనేయులు ఇళ్లు కాలిపోగా ఇంటికి వెళ్లి పరామర్శించి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ.. కాపులను ఓటు బ్యాంకుగా వాడుకుని వంచించిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు అధికారంలో ఉండగా కాపులపై కేసులు పెట్టి హింసించి వైనాన్ని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్‌పై దాడి చేయించి పైశాచికానందం పొందుతున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. సంక్షేమ ప్రభుత్వం మళ్లీ కొనసాగేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో మండల ఇన్‌చార్జ్‌లు వెంకటరత్నం, నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మనాగిరెడ్డి, వేముల పద్మాజానకిరామయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షులు చింతా శ్రీనివాసరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు గాదె నాసరరెడ్డి, భీమవరం, ఈదర సర్పంచ్‌లు అయమలమూడి సుజాతవెంకటరావు, వంగల పద్మావతిశ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ పున్నపు పాపారావు, భీమవరం, ఈదర గ్రామాల ప్రధాన నాయకులు మన్నం అంజయ్య, నలబోతు రామకృష్ణ, శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, రాయపూడి వెంకటరావు, అబ్బుని అంజిరెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, మండల నాయకులు మేడగం వెంకటరమణారెడ్డి, భిక్షాలురెడ్డి, యరబ్రోలు శ్రీనివాసరెడ్డి, అప్పిరెడ్డి, మధు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.